GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 356 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 19-08-2024 | పేజీలు : 4

## తోబుట్టువుల ప్రేమకు రక్షాబంధన్ ప్రతీక

**- మాజీ ఎంపీ నామ**



**టీ మీడియా,ఆగస్టు18 ఖమ్మం :** సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా రాఖీ నిలుస్తుందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు నామ నాగేశ్వరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ల అనుబంధం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానుబంధాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అక్కా చెల్లమ్మలందరికి రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల కోసం బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# మసాజ్ ముసుగులో.. బ్రోతల్ దందా



## బిజీబిజీగా స్పా స్పెంటర్

**టి మీడియా, ఆగస్ట్ 18, హైదరాబాద్:** థాయ్ రాజా థాయ్.. మీరు చదివింది కరెక్టే..! కాయ్ రాజా కాయ్ అనడానికి ఇది బెట్టింగ్ వ్యవహారం కాదు. మసాజ్ ముసుగులో బ్రోతల్ దందా..! ఎందరో యువతుల్ని ఈ రొంపిలోకి దింపుతూ వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారు కేటుగాళ్లు. ఇటీవల సైబర్ కేటుగాళ్ల బెండు తీసిన హైదరాబాద్ పోలీసులు.. ఇప్పుడు డర్టీ కల్చర్‌పై ఫోకస్ పెట్టారు.దుకాణాన్ని చూస్తే వెల్ నెస్ స్పా, ఫిట్ నెస్ స్పా, మసాజ్ సెంటర్ అని ఉంటుంది. కానీ వీళ్లు చేసేది మసాజ్ ముసుగులో బ్రోతల్ దందా..! ఎందరో యువతుల్ని ఈ రొంపిలోకి దింపుతూ వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారు కేటుగాళ్లు. గల్లీ గల్లీలో ఇదో గలీజ్ కల్చర్‌గా మారింది.హైదరాబాద్‌లో మసాజ్ ముసుగులో హైటెక్ వ్యభిచారం సాగుతోంది. హైఫై మసాజ్ సెంటర్ల నుంచి గల్లీలో ఉన్న స్పా సెంటర్ల వరకు అంతా డర్టీ పిక్చరే. తాజాగా హైదరాబాద్‌లో స్పా పేరిట జరుగుతున్న గలీజ్ దందాను బయటపెట్టారు పోలీసులు. సరైన అనుమతులే లేకుండా కొన్ని స్పాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఈ క్రమంలోనే చందానగర్‌లోని ఓ స్పా సెంటర్ పై హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసుల దాడి చేశారు. ఇందులో నిబంధనలకు విరుద్ధంగా అబ్బాయిలకు అమ్మాయిలు అశ్లీలంగా మసాజ్ చేస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. స్పా సెంటర్ నిర్వహకులు కనీస నిబంధనలు పాటించకుండా రెసిడెన్షియల్ ఏరియాలోనే ఈ తతంగం సాగిస్తున్నారు.చందానగరలో స్పా ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పక్కా సమాచారంతో స్పా సెంటర్ పై దాడి చేశారు హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీసులు. దీంతో నలుగురు యువతులు, ముగ్గురు విటులు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడ్డ వారి నుండి నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసలు దర్యాప్తు చేస్తున్నారు.అయితే, గత కొన్నేళ్లుగా వివాదస్పదంగా ఉన్న స్పాలపై పోలీసులు దాడులు చేసిన వారిలో మార్పు రావడం లేదు. దాడుల పట్టుబడితే కొన్ని రోజులపాటు కార్యకలాపాలు అపేసి తిరిగి బోర్డు మార్చేసి అదే ప్లేస్‌లో మళ్లీ స్పా సెంటర్లను ఓపెన్ చేస్తున్నారు. కేసులు నమోదు అయిన వారిని పక్కకు తప్పించి వెరే స్టాఫ్‌తో అసాంఘీక పనులు చేస్తున్నారు. బంజారాహిల్స్, జుబ్లీహిల్స్, మాదాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి లాంటి ప్రాంతాల్లో థాయిలాండ్ రష్యా నుండి వచ్చిన అమ్మాయిలతో మసాజ్ చేస్తున్న ఉదంతలు గతంలో బయట పడ్డాయి. వీరిని బిజినెస్, విజిటర్ వీసాతో నగరానికి తీసుకువచ్చి వ్యభిచారం చేస్తున్నారు. ఈ దందా అంతా ముంబై, హైదరాబాద్, బెంగుళూరు కేంద్రంగా జరుగుతున్నట్టు తేలింది. గతంలో సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో అంతర్జాతీయ ఉమెన్ ట్రాఫికింగ్ నెట్ వర్క్‌ను గుట్టు రట్టు చేశారు పోలీసులు. వీరంతా అమ్మాయిల ఫోటోలను వాట్సప్‌లో పంపిస్తే ఇక్కడి ఏజెంట్ల డిమాండ్‌కి తగ్గట్టు అమ్మాయిలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు.మసాజ్ సెంటర్ నిర్వహకులు ఖచ్చితంగా పాటించాల్సిన నిబందనలపై ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. అ నిబంధనల ప్రకారం మసాజ్ సెంటర్లు నిర్వహించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కానీ ఇలాంటి నిబంధనలు హైదరాబాద్‌లోని ఏ స్పా సెంటర్లు పాటించడం లేదు. సర్టిఫైడ్ మసాజ్ థెరఫిస్ట్ ఉండాలనే నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదు. మొత్తానికి ఇలాంటి నీచ సంస్కృతి హైదరాబాద్‌లో ఉంది అంటే నమ్మక తప్పదు.



## కదులుతున్న... అవినీతి డొంక



### ఖమ్మం కేంద్రంగా వైద్య ఆరోగ్యశాఖలో రూ.కోట్లు దందా

4లో..

జే.డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

## కొవ్వొత్తులతో ర్యాలీ



**టీ మీడియా,ఆగస్టు18, భద్రాచలం:** కలకత్తాలో వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా భద్రాచలం పట్టణంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చారు గుల్ల శ్రీనివాస్ పాల్గొని వైద్య విద్యార్థిని మృతి క సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధినేత కంభంపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే మాటకు అర్థం తెలిపే ప్రాణాలు కాపాడే దేవుళ్ళ ను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరం అని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా చట్టాలను రూపొందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జీడీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సీ సభ్యులు కడాలి నాగరాజు,యూసఫ్ మీయా, వేమూరి పవన్ రామోజు రాముడు ,భీమవరపు వెంకటరెడ్డి, ఎస్ కే టి గ్రూప్ రాము, కొండిశెట్టి సత్యనారాయణ, పి ,వాసు, చారు గుల్ల పండు, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, కే శ్రీనివాస్, ఉడతా రమేష్, చెంచు సుబ్బారావు, చారు గుల్ల దుర్గాప్రసాద్ , భద్రాద్రి మహిళా సమితి సీతా మహాలక్ష్మి, పద్మ, ముంతాజ్, జ్యోతి, మల్లిక , జానకి, ప్రభమని, మీడియా మిత్రులు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మైండ్‌గేమ్ పాలిటిక్స్

- చర్చ జరుగుతుందని డైవర్ట్
- అంతా ఆఫ్ ది రికార్డే.



**టీ మీడియా,ఆగస్టు18, హైదరాబాద్:** నో అఫిషియల్ రికార్డ్. ఎవరూ మైకుల ముందు మాట్లాడలేదు. అంతా ఆఫ్ ది రికార్డే. కానీ, విషయం మాత్రం భయంకరంగా బ్లాస్ట్ అయింది. నో అఫిషియల్ రికార్డ్. ఎవరూ మైకుల ముందు మాట్లాడలేదు. అంతా ఆఫ్ ది రికార్డే. కానీ, విషయం మాత్రం భయంకరంగా బ్లాస్ట్ అయింది. చెప్పాలంటే.. ఇదో కొత్త స్ట్రాటజీ. మైండ్‌గేమ్ పాలిటిక్స్‌లో ట్రెండ్ సృష్టించబోతోంది. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆడుతున్న ఈ సరికొత్త గేమ్‌షోపై అంతటా చర్చ జరుగుతోందంటే.. మ్యాటర్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ.. ఏంటా మైండ్‌గేమ్ పాలిటిక్స్..?గీతను చిన్నది చేయాలంటే.. సింపుల్‌గా అటు ఇటు చెరిపేస్తే చాలు. కాని, గీతపై పెద్ద గీతే గీయాలని చెబుతుంటారు పెద్దలు. చెరిపేయడం పెద్ద లెక్క కాదు. అంతకు మించి గీత గీయడంలోనే అసలు నేర్పు. కేటీఆర్ చేసింది అదేనా? సీఎం రేవంత్‌రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలను ఖండించలేదు. ఆచ్‌తూచ్ అనలేదు. మీడియా ముందుకొచ్చో, ఎక్స్ వేదికగానో కామెంట్స్ చేయలేదు. సింపుల్‌గా.. దానిపైన ఓ పెద్ద గీత గీశారంతే.మీడియా ప్రతినిధులతో జరిగిన చిట్‌చాట్‌లో రేవంత్‌రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. కీలకం అనేకంటే.. సెన్సేషనల్ కామెంట్స్ అనడమే బెటర్. 'బీజేపీలో బీఆర్ఎస్ విలీనం' అనే పాట కొత్తదేం కాదు. ఆ రెండు పార్టీలకు లింక్ కలిపి మాంచి బీట్ ఉన్న సాంగ్ రిలీజ్ చేశారు ఎన్నికలకు ముందు. బ్లాక్‌బాస్టర్ హిట్ అయిందది. గెలుపు కాంగ్రెస్ ఖాతాలో పడింది. ఇప్పుడు అదే పాటను రీమిక్స్ చేసి సరికొత్త ట్యూన్‌లో వినిపించారు సీఎం రేవంత్ రెడ్డి. ఇంకాస్త మాస్ మసాలా అద్దారంతే. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవడం ఖాయం అంటూనే.. ఈసారి ఎవరెవరికి ఏయే పదవులు వస్తాయో కూడా చెప్పేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గవర్నర్ పదవి, కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాలోకి హరీష్ రావు రాబోతున్నారంటూ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ సభ్యులున్నారు. ఎలాగూ విలీనం కాబట్టి ఆ నలుగురు ఎంపీలకు బదులుగా కవితకు బెయిల్, రాజ్యసభ సీటు దక్కుతుందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు ఈ విషయాన్ని ఇప్పుడు ఖండించినా.. ఎప్పటికైనా జరిగేది ఇదేనంటూ కుండబద్దలు కొట్టారు సీఎం రేవంత్. మీడియాతో చిట్‌చాట్ చేసినా.. విషయం భూకంపం పుట్టించేదైతే చాలు.. ఛానెల్స్‌లో బ్రేకింగ్ న్యూస్‌లా మారుతుందని సీఎం రేవంత్‌రెడ్డికి బాగా తెలుసు. ఆయన స్ట్రాటజీ గట్టిగానే వర్కౌట్ అయింది. రాష్ట్రం మొత్తం ఈ టాపిక్‌పై చర్చోపచర్చలు జరిగాయి.సాధారణంగా ఇలాంటి బాంబ్ బ్లాస్ట్ కామెంట్స్ సీఎం రేవంత్‌రెడ్డి నుంచి వస్తే.. వెంటనే అదే స్థాయిలో కౌంటర్ వస్తుంది. కాని, కేటీఆర్ మాత్రం వేరే స్ట్రాటజీ అప్లై చేశారు. ఒక విధంగా రేవంత్‌రెడ్డి వ్యూహంలోనే వెళ్లారు. మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. సీఎం రేవంత్, పీఎం మోదీ మధ్య ఓ ఆసక్తికర చర్చ జరిగిందంటూ చెప్పడం మొదలుపెట్టారు కేటీఆర్. 'తన రాజకీయం పుట్టిందే బీజేపీలో.. రాజకీయ ప్రస్థానం ముగిసేది కూడా బీజేపీలోనే' అని మోదీతో రేవంత్‌రెడ్డి చెప్పారని కేటీఆర్ చిన్నగా మాటలు వదిలారు. రేవంత్‌రెడ్డి పొలిటికల్ కెరీర్ ఎబివిపి నుంచి మొదలైంది కాబట్టి.. చివరకు చేరేది కూడా అదే పార్టీలోకే అని మోదీతో చెప్పుకున్నారట.ఈ విషయం మీకెలా తెలుసని అడిగితే.. తనకున్న ఢిల్లీ సోర్స్ ద్వారా మ్యాటర్ తెలిసిందని మీడియా ప్రతినిధులకు చెప్పారు కేటీఆర్. ఎబివిపి ద్వారా కాషాయ జెండాతో రాజకీయాల్లోకి వచ్చిన రేవంత్.. అదే జెండా కప్పుకుని చనిపోతానని మోదీతో చెప్పారట అని కేటీఆర్ ఎక్స్‌ప్లైన్ చేశారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఒకరికొకరు ఎప్పుడూ టచ్‌లోనే ఉంటారని, మోదీతో ఈ విషయం మాట్లాడింది నిజమో కాదో రేవంత్ రెడ్డే క్లారిటీ ఇవ్వాలంటూ ఓ ముగింపు ఇచ్చారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి ఉన్న సంబంధాలపై ఆయనే ప్రజలకు క్లారిటీ ఇవ్వాలంటూ చిట్‌చాట్ ముగించారు. మొత్తానికి ఇదీ విషయం.ఇవన్నీ చూస్తున్న బీజేపీ ఊరికే ఉంటుందా..! గత ఎన్నికల్లో డ్యామేజ్ జరిగిందే బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనన్న స్లోగన్‌తోనే..! సో, కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే లైన్‌లోకి వచ్చేశారు. రేవంత్, కేటీఆర్ చిట్‌చాట్‌కు కౌంటర్ ఇస్తూ.. కేసీఆర్‌కే ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ పదవి, హరీష్‌రావుకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారంటూ మాట్లాడారు. వాళ్లకు వాళ్లు అంటించుకుంటున్న కాషాయ రంగును.. ఇలా చెరిపేసే ప్రయత్నం చేశారు బండి సంజయ్. కానీ, ఒక్క విషయం చెప్పుకోవాలిక్కడ. కేటీఆర్ ఇచ్చిన సమాధానమే అనుకోండి, చిట్‌చాట్ అనుకోండి.. ఇక్కడ కాంగ్రెస్‌కు, బీజేపీకి ఒకేసారి కౌంటర్ ఇచ్చినట్టైంది. వెంటనే బీజేపీ కూడా సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది. ఎంతైనా.. ప్రధాని మోదీతో లింక్ కలిసింది కదా.. బీజేపీ మైక్ ముందుకు రావాల్సిందే..!మొత్తానికి, ఎవరూ ఊహించని మైండ్‌గేమ్ ఇది. కారుకు కాషాయ రంగు పూయాలనుకుంటున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. రివర్స్ ఆపరేషన్‌లో భాగంగా రేవంత్‌రెడ్డికే కాషాయ రంగు పులుముతున్నారు కేటీఆర్. ఎబివిపితో రేవంత్‌రెడ్డి రాజకీయ అడుగులు పడ్డాయన్నదీ నిజం. అధికారంలో ఉన్నప్పుడు బీజేపీతో బీఆర్ఎస్ చాలా క్లోజ్‌గా మూవ్ అయిందన్నదీ నిజమే..! సో, బీజేపీతో లింకులు ఉన్నాయని చెబితే.. ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇలా డైవర్ట్ చేసుకుంటున్నారు ఈ ఇద్దరూ.



# ఎంత కష్టమొచ్చిందమ్మా...

## తల్లి అంత్యక్రియలకోసం చిన్నారి భిక్షాటన



**టి మీడియా, ఆగస్ట్ 18,నిర్మల్:** విధి ఆడిన వింత నాటకం.. ఏ చిన్నారికీ రాని కష్టమిది. కలలో కూడా ఊహించని హృదయవిదారక ఘటన ఇది. తల్లి అంతిమసంస్కారాల కోసం ఈ చిన్నారి పడిన వేదన చూస్తే.. కంట నీరు రాక మానదు.. ఈ విషాదఘటన నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది.. నిర్మల్ తానూర్ మండలం బేళ్తరోడ గ్రామానికి చెందిన దుర్గకు పదకొండేళ్ల వయసు.. కొన్ని నెలల క్రితం ఆమె తండ్రి అనారోగ్యంతో చనిపోయాడు. ఇప్పుడు తల్లి గంగామణి కూడా ఆత్మహత్య చేసుకుంది. ఆ చిన్నారికి ఉన్న ఒకే ఒక్క ఆధారమైన తల్లి కూడా చనిపోవడంతో పాప ఒంటరిగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు సాయం చేసేందుకు అయిన వాళ్లెవరూ లేరు. దూరపు బంధువులు కూడా పట్టనట్టు వ్యవహరించారు. దీంతో చేసేదేమీ లేక.. తల్లి అంత్యక్రియల కోసం ఆ చిన్నారి భిక్షాటన చేసింది. సాయం చేయండి అంటూ గ్రామస్తులను వేడుకుంది. స్థానికులు ఇచ్చిన పదో, పరకో పోగేసి తల్లికి అంతిమ కార్యక్రమాలు నిర్వహించి చిన్నారి దుర్గ. పదకొండేళ్ల చిన్నారి తన తల్లి అంత్యక్రియల అవసరాల కోసం చందాలు అడగడం అందర్నీ కలచివేసింది.

### స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం..

నిర్మల్ జిల్లా ముధోల్ తాలూకా తానూరు మండలం బెల్ తరోడా గ్రామంలో నివాసం ఉంటున్న గంగామణి (36) భర్తతో గొడవ పడి.. కూలీనాలీ చేసుకుని 11 ఏళ్ల కూతురు దుర్గతో కలిసి ఒంటరిగా జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలోనే.. భర్త అనారోగ్యంతో చనిపోయయాడు.. ఆ తర్వాత కొన్నాళ్లకే.. ఏ కష్టమొచ్చిందో తెలియదు.. కానీ చిన్నారిని ఒంటరిని చేసి ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. దీంతో చిన్నారి దుర్గ ఒంటరైంది.. చిల్లిగవ్వ లేదు.. దగ్గరి బంధువులు లేరు.. విగత జీవిలా పడి ఉన్న తల్లి గంగామణి అంత్యక్రియలు నిర్వహించేందుకు నా అన్నవారు ఎవరూ తోడుగా రాకపోవడంతో ఏం చేయాలో ఎ తెలియక వెక్కి వెక్కి ఏడుస్తూ ఉండిపోయింది.. చిన్నారి దుర్గ.బంధువులు ఉన్నా ఆర్థికంగా అండగా నిలవకపోవడంతో తప్పని పరిస్థితుల్లో తల్లి చివరి మజిలీ కోసం భిక్షాటన చేపట్టింది ఆ చిన్నారి. తల్లి మృతదేహం సమీపంలో ఓ చిన్న గుడ్డను పరిచి తోచిన సాయం చేయమంటూ స్థానికులను వేడుకుంది.. ఈ సమాచారం తెలిసిన స్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చి తమవంతు ఆర్థిక సాయం అందించారు.. ఆత్మహత్య కావడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. విచారణ కోసం వచ్చిన పోలీస్ సిబ్బంది కూడా తోచిన సాయం అందించారు.. కాగా.. ఈ విషయం తెలిసిన మరికొందరు ఆన్ లైన్ ద్వారా చిన్నారికి తోడుగా నిలిచి అంత్యక్రియలకు సాయం అందించారు.. కాగా.. ఈ ఘటన స్థానికులను, చూపరులను కంటతడి పెట్టించింది.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

• డాక్టర్ రాజశేఖర్



**టీ మీడియా ,ఆగస్టు 18 ,చిన్నంబావి:** చిన్నంబావి మండలం లోని అమ్మాయి పల్లి, గ్రామం లో డాక్టర్ రాజశేఖర్, ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా ఏ ఎల్ ఓ టీం, మరియు స్థానిక సిబ్బంది చే గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే, ఆంటీ లార్వాల్ సర్వే చేస్తూ,డెంగ్యూ, పాజిటివ్ కేసుల ఇంటిని సందర్శించి కాంటాక్ట్ స్లైడ్స్ సేకరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలంలో దోమలు అధిక సంఖ్యలో వృద్ధి చెందుతాయని వాటి ద్వారా డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు,మొదలగు వ్యాధులు, వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలకు వివరిస్తూ,ఎక్కువ రోజులు నీరు, నిలువ ఉండ కుండా డ్రమ్ములు,కుండలు సంపులను శుభ్రంగా కడుకొన్ని వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు మంచి నీటిని వేడి చేసి చల్లార్చుకొని తాగాలని సూచించారు.అదే విదంగా ప్రతి రోజు సాయంత్రం దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు,కిటికీలు మూసుకొని ఉంచు కోవడంతో పాటు దోమలు కుట్ట కుండా దోమ తెరలు వాడాలని దోమల నివారణ కాయల్స్ వాడాలని చూచించారు.జ్వరం వచ్చిన వారు నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణమే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య సెంటర్లో చికిత్సలు చేయించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ దయామని, హెచ్ ఇ ఓ కేశవులు,జిల్లా ఏ ఎల్ ఓ టీమ్ సభ్యులు గంధం రాజు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు రాములు, జహంగీర్, ఎల్ టి వెంకటేష్, రవికుమార్, అండ్ బ్రీడింగ్ చెక్కర్ రవి, ఏఎన్ఎంలు సుజాత, రామేశ్వరి, భారతి, రాధిక, జయమ్మ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల హక్కులకై పోరాడిన యోధుడు పాపన్నగౌడ్



**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ తో కలిసి ముఖ్య అతీథులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ యం. నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటిసి వామన్ గౌడ్, సంఘ నాయకులు, జిల్లా అధికారులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర తెలంగాణ స్వాతంత్రం తొలి పోరాట యోధుడు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి కార్యక్రమం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించడం జరిగింది.వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దొరల అరాచకాలను మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు బహుజన రాజాధికార పోరాటయోధుడు బహుజన విప్లవ వీరుడు గోల్కొండ కోటపై మొట్టమొదటి జెండా ఎగరవేసిన బహుజన రాజ్యాంగాన్ని విస్తరించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం ఆ మహనీయునికి ఇదే మా ఘన నివాళులు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు తన విప్లవాత్మక ఆలోచనలతో భారతీయులలో స్వాతంత్ర్యం జ్యోతిని రగిలించిన విప్లవ వీరుడు ఆజాద్ హిందూ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గౌడ సంఘం పెద్దలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ సేవాదళ్ ఐఎన్టియుసి మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం అంజనగిరి గ్రామంలో దస్తగిరి, సుభద్రమ్మ మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర ఏఐసిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి కి తెలియచేస్తే వారి మృతికి సంతాపం తెలియచేశారు.ఆదిత్యరెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించి, ఆర్థిక సహాయం చేయడం జరిగింది. బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు

## కానిస్టేబుల్ కుటుంబానికి సంతాపం తెలియజేసిన ఎస్పీ



**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ఏ ఆర్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ శనివారం రోజున రక్తపోటుతో మరణించిన కానిస్టేబుల్ యం. శ్రీనివాసులు ఏఆర్ పిసి నెంబర్ 508 కుటుంబానికి ఆదివారం వనపర్తి పట్టణంలో వద్దే గేరీ నందు గల తన నివాసం నందు ఎస్పీ రావుల గిరిధర్, నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం తెలియజేసినారు. తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు.పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. కానిస్టేబుల్ సతీమణి లక్ష్మి కూతురు సాహితి లను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేసినారు.పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ కి బోనాలు



**టి మీడియా, ఆగస్ట్ 18,ముదిగొండ :** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**టీ మీడియా ,ఆగస్టు 18, చిన్నంబావి:** చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,374 వ జయంతి సందర్భంగా ఆయన కు గౌడ సంఘం ఆధ్వర్యం లో ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,అని శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి, రాజకీయ-సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అని గౌడ సంఘం సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్, విష్ణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ పై దాడిని ఖండించిన జొన్నలగడ్డ రాజు



**టీ మీడియా, ఆగస్టు 18,సత్తుపల్లి :** నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి పూర్ణ కంటి శ్యామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ యూత్ వింగ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జొన్నగడ్డ రాజు మాట్లాడుతూ హైదరాబాదు గాజుల రామవరంలో ఆగస్టు 15 రాత్రి చర్చిపై దాడి చేసి పాస్టర్ ప్రసాద్ ను తీవ్రంగా గాయపరచడం అనేది సభ్య సమాజం తరలించుకునేలా ఉందన్నారు, సమాజంలోని అందరి బాగోవు కోసం ప్రార్థనను జరిపే సువార్తికులపై దాడి చేయడమంటే అది దేవుడిపై దాడి చేయటమేనన్నారు, ఇలాంటి దాడులను అరికట్టే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు, తెలుగు రాష్ట్రంలోనే ఇలా జరగటం చాలా బాధాకరమని మతోన్మాదులు మతాల మధ్య చిచ్చులు పెట్టి తమ లాభాన్ని సంపాదించుకోవాలని చూస్తున్న ప్రతి ఒక్కరిని క్రైస్తవ యువత తిప్పి కొట్టాలని,ఎన్ సి సి జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో రేపు సాయంత్రం జరుగుతున్న ప్రదర్శనలో భారీ ఎత్తున క్రైస్తవ యువత మరియు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, సత్తుపల్లి అంబేద్కర్ స్టార్చ్ దగ్గర నుంచి పాత సెంటర్ వరకు ఈ ప్రదర్శన నిర్వహించడం జరుగుతున్నదన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎర్ర అమర్ మల్లెల వెంకీ,ఇనపనూరి రాధాకృష్ణ,సింగపూర్ రాము, నారపోగు రాజశేఖర్, షేక్ సాదిక్, జొన్నగట్ల సంతోష్, నూతనకి శివరాం,శ్రీరాముల దినేష్,బంటు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తా

• జిల్లా అధ్యక్షునిగా చింతకుంట మద్దిలేటి



**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** దేశంలో వికలాంగుల సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వ లక్ష సాధన ధ్యేయంగా ఎన్పిఆర్డి ఇండియా రూపుదిద్దుతుంది వికలాంగుల హక్కుల సంక్షేమం కోసం జాతీయ రాష్ట్ర స్థాయిలో అనేక ఉద్యమాలు నిర్వహించి వికలాంగుల హక్కుల చట్టం 2016 తో పాటు రాష్ట్రంలో పింఛన్ పెంపు తదితర ఎన్నో విజయాలు సాధించడం జరిగింది ఆత్మగౌరవం హక్కులు సంక్షేమానికి నిరంతర కృషి ద్వారా వికలాంగుల జీవితాలలో వెలుగు నింపేందుకు ఎన్పిఆర్డి ఇండియా ధ్యేయంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నంలో జాతీయస్థాయిలో వికలాంగులందరిని ఐక్యం చేసి ముందుకు నడిపించే ఈ మహతర్త ద్వారా కృషిలో భాగ్య స్వామి చేసేందుకు సంకల్పంతో జిల్లా అధ్యక్షునిగా చింతకుంట మద్దిలేటిని నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు మాట్లాడుతూ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర కార్యదర్శి బెస్త యాదగిరి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. వనపర్తి జిల్లాలో నిరంతరం వికలాంగుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇట్టి సమస్యలు సాలువ అయ్యే విధంగా కృషి చేస్తానని తెలుపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నపూర్ణ, రాంలీ, సుశీల, రాజు, విజయ్, జనార్ధన్, మహేశ్వరి, గోవిందమ్మ , శాంత తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోకపోతే పోరాటమే

• గాయం తిరుపతిరావు



**టీ మీడియా,ఆగస్టు 18,పెనుబల్లి:** మండల పరిధిలో గల పార్థసారథిపురం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు నకిలీ విత్తనాల భారిన పడి మోసపోయిన రైతులను పరామర్శించారు.విత్తులు లేకుండా బెండ్లతో ఈనీన మొక్కజొన్న చేలను పరిశీలించారు.అనంతరం గాయం మాట్లాడుతూ మోసం చేసిన వ్యాపారులపై,విత్తన కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని లేకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,శివరావు,రాఘవులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**టీ మీడియా,ఆగస్ట్ 18,గోదావరిఖని :** తెలంగాణ బిసి ఐక్య వేదిక,తెలంగాణ విద్యార్థి యువజన సమితి జిల్లా అధ్యక్షుడు బాలసాని ఆశిష్ ఆధ్వర్యంలో ఆదివారం బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా పాపన్న గడ్డ ( బి పవర్ హౌస్) వద్ద ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దాసరి విజయ్ కుమార్,నాయకులు గుడికందుల రవి,నేరెళ్ల రమేష్ గౌడ్, కోదాటి శ్రీధర్,తోట నరేష్, హరి,కిరణ్,వెంకటేష్, రాహుల్,రేణిగుంట అరవింద్,జంజర్ల శ్వేత శనిగారపు స్వాతి,రత్న మని కుమార్,శనిగారపు రాజ్ కుమార్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా అధ్యక్షులుగా బుట్టి శ్రీనివాస్



**టీ మీడియా,ఆగస్ట్ 18,గోదావరిఖని :** విద్యార్థుల రాజకీయ పార్టీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్నికల ప్రణాళిక చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,మన్మోహన్ తమ్మెర నేతృత్వంలో.ఆదివారం విద్యార్థుల రాజకీయ పార్టీ కార్యాలయం రామగుండంలో కీలక నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రానున్న రోజుల్లో జరగబోతున్న ఎలక్షన్ దృశ్య పార్టీ బలోపిత చేసే దిశగా కార్యాచరణ రూపొందించడం జరిగింది. విద్యార్థుల రాజకీయ పార్టీ అధ్యక్షులు యెచ్చు సునీల్,ఆదేశాల మేరకు మన్మోహన్ తమ్మెర అధ్యక్షతన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షునిగా బుట్టి శ్రీనివాస్ నియమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...పార్టీ విధి విధానాలకు కట్టుబడిపార్టీ కార్యకర్తలతో మమేకమైపార్టీని ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు శ్రమిస్తానని రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలు ముమ్మరం చేస్తానని.. తనను గుర్తించి ఈ పదవిని ఇచ్చిన వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక



**టీ మీడియా, ఆగస్టు18,సత్తుపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ,ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న ఏకం చేశారని,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్? తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకగా పేర్కొన్నారు ,మొఘల్ సైనికులు, స్థానిక భూస్వామ్య జమీందార్లతో జరిగిన ఘర్షణతో ఆయనను బందిపోటుగా ముద్రించబడ్డారని,పాపన్న స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల నాయకత్వాన్ని సముచితంగా గౌరవించుకుంటున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, నియోజకవర్గ గౌడా నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు బండారు శ్రీనివాసులు గౌడ్ జిల్లా అధ్యక్షులు గౌడ సంఘం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల యందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గోల్కొండ నవాబుపై యుద్ధం ప్రకటించి రాజాధికారాన్ని చేజిక్కించుకొని ఆరు నెలల పాటు గోల్కొండ సామ్రాజ్యాలే ఏలిన దళిత బహుజన బిడ్డ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయనను అందరూ భావితరాల వాళ్ళు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. వామన్ గౌడ్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని కోరారు. రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జనగాం జిల్లాకు సర్దార్ సారాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని తీర్మానించి ఎమ్మెల్యే కి కలెక్టర్ కి వినతి పత్రాలతో ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్, శ్రీధర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, బి కృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్, శంకర్ ప్రసాద్ మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్, సురేష్ గౌడ్ రాష్ట్ర గౌడసంఘం నాయకులు, శంకర్ గౌడ్ కళావేదిక జిల్లా అధ్యక్షులు, వరప్రసాద్ గౌడ్ తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రామస్వామి గౌడ్ టిసిఎస్ గౌడ సంఘం అధ్యక్షులు, బ్రహ్మం కౌన్సిలర్, మధుసూదన్ గౌడ్ , తిరుపతయ్య కాంగ్రెస్ నాయకులు , రామన్ గౌడ్, భగవంతుడు జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు, ఈశ్వరయ్య గౌడ్ జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి , కుమార్ గౌడ్, సురేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, నాగరాజ్ గౌడ్, రవీందర్ గౌడ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించా...

• మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు18,నల్లగొండ :** భారతదేశంలో వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించిన ప్రభుత్వాలే ప్రజాదరణ పొందుతాయి. రాజేందర్ రెడ్డి కృషి విశ్వవిద్యాలయాలకు మించి వ్యవసాయ సంస్కరణలకు నాంది.ఆధునిక వ్యవసాయ పద్దతులు అనుసరించిననాడు వ్యవసాయాన్ని మించిన పరిశ్రమ ఉండదు.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి.గత రెండు రోజులుగా నల్గొండ జిల్లా ఎన్.జీ. కళాశాల మైదానంలో రైతుబడి అగ్రిషో పేరిట రాజేందర్ రెడ్డి నిర్వహిస్తున్న రైతు చైతన్య ఆధునిక వ్యవసాయ పద్దతుల అవగాహన సదస్సులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వేల సంవత్సరాల క్రింద భారతదేశ మూలవృత్తి వ్యవసాయంగా కొనసాగిందని, రక రకాల వ్యాపారాలు వ్యవసాయాన్ని ఆవహించి నిర్లక్ష్యం చేయబడ్డదని ఈ ప్రక్రియ భవిష్యత్తు తరాలకు ప్రమాద ఘంటికలు సూచిస్తుందని అందరం అప్రమత్తం కావలసిన అత్యవసర పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు. రైతులు ఖాడే క్రింద పడేసిననాడు అందరి భవిష్యత్తు అంధకారమే అందరికీ అన్నం కరువు అవుతుందని




అన్నారు.స్వామునాథన్ పొందిన రైతే నిజమైన శాస్త్రవేత్త అని ఆయన రైతులను కొనియాడారు.నేటి ప్రభుత్వాలు వాటి మనుగడ కోసం రైతులను తమ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయి తప్ప భవిష్యత్తు తరాల గూర్చి ఆలోచించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయాన్ని ఆధునిక కాలంతో పోటీపడి రోజువారీగా ఎంతమంది కూలీలు అవసరం ట్రాక్టర్, వరికోత,వంటి సౌకర్యాలు ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న నాడు రైతులకు పెట్టుబడి తగ్గుతుందని ఆదిశగా రైతులను చైతన్యం చేయాలని విశ్వవిద్యాలయాలకు పిలుపునిచ్చారు.విశ్వవిద్యాలయాలు రైతులకు ఒక గ్రూపు,వ్యక్తులకు,సంఘాలకు, సొసైటీలకు వాడే మిషనరీని అందుబాటులో ఉంచగలుగుతే వారి పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరిగి వ్యవసాయం అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు.రైతు భూమిని తల్లిగా పంటను బిడ్డగా పంటపండే వరకు ఒక తపస్సుగా రైతు ఆచరిస్తాడని అందుకే రైతే రాజు అన్న నినాదం నిజమైంది అని అన్నారు.కె.సి.ఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుబంధు,రైతు భీమా, ఋణ మాఫీ సకాలంలో ఇచ్చి రైతును అగ్రభాగాన నిలిపిందని నేటి ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రైతును గోసపెడుతుందని ఋణ మాఫీ అందరికీ అని అసంపూర్తి చేసి రైతులను రోడ్డు పాలుజేసిందని అన్నారు.నిర్వాహకులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో నిరంజన్ రెడ్డి ఇచ్చిన వ్యవసాయ సలహాల సూచనలు నన్ను ఈ బృహత్ కార్యక్రమానికి పురికొల్పింది అని అందుకు నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.వేలాది రైతుల సమక్షంలో నిరంజన్ రెడ్డిని రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర బి.ఆర్.ఎస్ కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మికులను పాలకులు గుర్తించాలి

• మాజీ ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు

**టీ మీడియా,ఆగస్టు 18, వేంసూరు:** మండల కేంద్రంలో గల గౌడ కల్లు గీత కార్మిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆఫీసు వద్ద పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు, గౌడ పెద్దలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.మాజీ ఎంపిటిసి నాయుడు వెంకటేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ పాలకులు గీత కార్మికుల శ్రమను గుర్తించాలని,వారికి భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి లను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని,పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్సా రాంబాబు,చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ , వాకా చెన్నారావు గౌడ్,మల్లెల్లి వెంకట్రాం గౌడ్ , జి.వి.నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ అవయవ, శరీరదాన సదస్సు

**టీ మీడియా,ఆగస్టు18, గోదావరిఖని ప్రతినిధి:** రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ బిర్లా స్టేడియంలో ఆదివారం జరిగిన జాతీయ అవయవ, శరీరదాన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి శ్రీ.ధన్కడ్, కేంద్ర రవాణాశాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా రాజస్థాన్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాజస్థాన్ విధానసభ స్పీకర్, దధీచి దేహ దాన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జే ఎస్ జీ సెంట్రల్ సంస్థాన్ ఫౌండర్ అధ్యక్షులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ అవయవ శరీర దానం ప్రతి పౌరుడికి అవసరమైనదని ,ఈ దిశలో కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు. ఉపరాష్ట్రపతి అయిన కొద్ది రోజుల్లోనే దధీచి దేహ దాన సమితి డిల్లీ వారు, అవయవ శరీర దానాలపై జాతీయ సదస్సును డిల్లీలో ఏర్పాటు చేసిన సందర్భంగా హాజరు కావడం మరువలేనిదని అన్నారు. మానవ మనుగడకు తోడ్పడే ఈ అవయవ, శరీరం మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి చరితార్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రొఫెసర్ భాటియా వ్రాసి ముద్రించిన ఆర్గాన్ బాడీ డొనేషన్ పుస్తకం ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం నుండి, గోదావరిఖని నుండి సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్ పాల్గొనగా, జైన్ సోషల్ గ్రూపు సెంట్రల్ సంస్థాన్ అధ్యక్షులు ఘనంగా సన్మానించారు.



## ప్రశాంతంగా ముగిసిన రాష్ట్ర పద్మశాలి అధ్యక్ష ఎన్నికలు

**టీ మీడియా, ఆగస్టు 18, ఖమ్మం** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు ఇంతవరకు రాష్ట్రంలో జరగలేదు. ప్రథమంగా జరిగి తమ హక్కులను కాపాడుకునే భాగంగా ఖమ్మం జిల్లాలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలు ఖమ్మంలో విజయ నర్సింగ్ హెూమ్ రిక్కా బజారులో బూతు నెంబర్ 1 ఏర్పాటు చేసి, అలాగే చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో బూతు నెంబర్ 2 ఏర్పాటు చేసినారు. జిల్లా ఓటర్లు ఎంతో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ నూతన అధ్యక్షుడిని ఎన్నుకొని చేనేత రంగాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, నేతన్నల ఆత్మహత్యలు నివారించుటకు, కార్మికులకు భీమా, నివాస గృహాలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులలో చేనేత కార్మికులకు, చేనేత వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, మన సమస్యల సాధనకు కష్టపడి పనిచేసే అధ్యక్షున్ని ఎన్నుకోవటానికి రాష్ట్రంలో ఉన్న తమ తమ బూతులకు వెళ్లి ఓటర్స్ లైన్లో ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాల్గొని ఓటు వేసిన ఓటర్లందరకు ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, బొమ్మ రాజేశ్వరరావు, పద్మ, జి.సూర్యప్రకాష్ రావు, రుద్ర బిక్షం, రాధాకృష్ణ, రుద్ర ప్రదీప్, జల్లా వెంకటేశ్వర్లు గజేంద్రుల నాగేశ్వరరావు, ముల్కా సురేష్, వి గోవర్ధన్ రావు, రచ్చ రామారావు మొదలగువారు పాల్గొన్నారు.




## నల్లమల ఘాట్ రోడ్లో గంట పాటు స్తంభించిన ట్రాఫిక్

**టీ మీడియా ,ఆగస్టు 18 పెద్ద దోర్నాల :** దోర్నాల మండల పరిధిలోని నల్లమల ఘాట్ రోడ్ లో కర్నూలు–జాతీయగుంటూరు రహదారిలో ఉన్న పిల్లల ఘాట్లో ఓ లారి మరమ్మత్తులకు గురై రోడ్డుకు అడ్డంగా నిలబడిపోవడంతో ట్రాఫిక్కు సుమారు గంట పాటు అంతరాయం ఏర్పడింది. కర్నూల్ నుండి పెద్ద దోర్నాల వైపుకు వస్తున్న లారీ మరమ్మత్తులకు గురై రోడ్డు మధ్యలో నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దోర్నాల నుండి కర్నూలు వైపుకు వెళ్లే లారీ ఈ లారీని అధిగమించబోయి రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో ఇటువైపు, అటువైపు, వాహనాలు ట్రాఫిక్ లో నిలిచిపోయాయి. వాహనదారులు వాహనదారులు శ్రమించి రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీని పక్కకు తీయడంతో ట్రాఫిక్ పునః ప్రారంభమైంది, గంట పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు,



## పూలమాల వేసి నివాళులు

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వారి చిత్రపటానికి బిఆర్ఎస్ యువజన నాయకులు వడ్రాల రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ మహనీయునికి ఇదే మా ఘన నివాళులు అన్నారు



## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆటో

**టీ మీడియా ,ఆగస్టు 18, పెద్ద దోర్నాల :** పెద్దదోర్నాల లోని హిందుస్థాన్ పెట్రోలియం పెట్రోల్ బంకుసమీపంలోని గ్రామ సచివాలయం -2 వద్ద రోడ్డుకు అడ్డంగా కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి ఆటో స్కూటీని ఢీకొనడంతో స్కూటీ పై ప్రయాణిస్తున్న అల్లూరయ్య అనే వ్యక్తి గాయపడ్డాడు, ఆటోల ప్రయాణిస్తున్న ఎన్ ఈదయ్య (19) బి. శ్రీనివాసులు(27) కే,వెంకట శివ గోపి, డి, కాసిం జి,సువర్ణరాజ్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటి భాష, పైలెట్ ప్రతాప్ 108 వాహనంలో పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు, గాయపడిన వీరికి ప్రభుత్వ వైద్యులు చికిత్స అందించారు, గాయపడిన వారు స్థానికంగా ఒక సప్లయర్స్ దుకాణంలో పనిచేస్తూ కార్మికులుఆటోలో తమ సామాగ్రిని తీసుకొని వచ్చేందుకు వెళ్తున్న క్రమంలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, పెద్దదోర్నాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,



## నూతన వధూవరులను ఆశీర్వదించినఎమ్మెల్యే

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో:** ఎమ్మెల్యే మేఘా రెడ్డి హై స్కూల్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సూగురు రమేష్ కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.బ్రహ్మంగారి ఆలయ లో గల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఊర్మిళ చారి కుమారుడి వివాహానికి హాజరై ఆశీర్వదించారు.అర్జీ గార్డెన్ లో నిర్వహించిన కురుమన్న యాదవ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంకూర్ గ్రామానికి చెందిన జ్యోతి వర్ధన్ రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హాజరయ్యారు. లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ తమ్ముడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం సంఘం ఫంక్షన్ హాల్లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీనివాసులు యాదవ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పెబ్బేరు మండలం వల్లపు రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించిన అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాబు కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి బంధుమిత్రులతో ఫోటోలు దిగుతూ కాసేపు సందడి చేశారు.అనంతరం పెబ్బేరు పట్టణంలోనీ బీసీ కాలనీ నందు నిర్వహించిన అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాధమ్మ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

**టీ మీడియా, ఆగస్టు 18 ,పెద్దదోర్నాల:** దోర్నాల మండలం కటకానిపల్లె గ్రామంలో స్వస్తిశ్రీ చాంద్రా మానేనా శ్రీ క్రోధి నామ సంవత్సర శ్రావణ బహుళ తదియలు అనగా ఈనెల 22 వ తేదీన గురువారం ఉదయం 8:38 నిమిషములకు ఉత్తరభాద్ర నక్షత్ర యుక్త కన్య లగ్న పుష్కరాంశమునందు కటకానిపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, సహిత గంగమ్మ,పోతురాజు స్వామి,నాగేంద్ర స్వామి, చెంచు దేవతల పునః ప్రతిష్ట మహెూత్సవం త్రయాహ్నిక దీక్ష పూర్వకముగా యాగశాల పురస్సముగా జరుపుకొనుటకు పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించడమైనది, కావున భక్తులందరూ ఈ దివ్య యంత్ర, విగ్రహ ప్రతిష్ట మహెూత్సవమునకు విచ్చేసి జరుగు నటువంటి కార్యక్రమంలో కటకనపల్లె గ్రామ ప్రజలు మరియు. వి నాగేశ్వరరావు ఆర్ ఐ ధన, వస్తు, ద్రవ్య రూపాన పాలుపంచుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మిక్కిలి ప్రేమతో ఆహ్వానిస్తున్నాం,



## అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా,ఆగస్టు18, గోదావరిఖని ప్రతినిధి:** సిపిఎం పార్టీ పైన సిపిఎం నాయకుల పైన చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏసిపిరమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటంలో భాగంగా ఇల్లులేని నిరుపేదలకు సుమారు 350 మంది ఇల్లు నిర్మించుకొని గంగానగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో నివాసం ఉంటున్నారని తెలిపారు. అందులో భాగంగా ఎస్ టి పి ప్లాంట్ నిర్మాణం కోసం స్థల సేకరణలో భాగంగా పేదలు వేసుకున్న 123 మంది తొలగించారని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అమెరికా పర్యటనలో భాగంగా అందుబాటులో లేకపోవడంతో ప్రతినిధులుగా బాలరాజు మహంకాళి స్వామి సిపిఎం నాయకత్వంతో చర్చలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఏసీబీ, డీసీపీ కూడా చర్చల్లో పాల్గొన్నారని అన్నారు. మల్లు స్వరాజ్యం కాలనీలోనే ఏర్పాటుచేసిన జనరల్ బాడీ సమావేశానికి వీరంతా హాజరై బాధితులకు పక్కనే ఉన్న స్థలంలో పునరావాసం కల్పిస్తామని ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు అందుకు సమ్మతించి, సిపిఎం పార్టీ నాయకత్వం బాధితులు అందరూ ఒప్పుకొని ఇళ్లతొలిగింపుకు సహకరించడం జరిగిందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే కొంతమంది నిజా నిజాలు తెలుసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే తోనే సిపిఎం పార్టీ నాయకత్వం కుమ్మక్కై ఇండ్ల తొలగింపుకు సహకరించారని డబ్బులు తీసుకున్నారని పోస్టులు పెడుతున్నారు. సిపిఎం పార్టీకి ఎమ్మెల్యేతో గానీ ఇతరులతో గాని ఉమ్మక్క అవ్వాల్సిన అవసరం లేదని, సిపిఎం పార్టీ ఎప్పుడైనా పేదల పక్షాన పేదలకు న్యాయం జరిగేంతవరకు నిలబడుతుందని అందుకోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని అన్నారు. కొంతమంది పని కట్టుకొని నిజ నిజాలు తెలుసుకోకుండా ఫేస్బుక్లో, వాట్సాప్ లో,సోషల్ మీడియాలో వేదికగా చేసుకొని లైవ్ లో పోస్టులు పెడుతూ సిపిఎం పార్టీ నాయకత్వాన్ని సిపిఎం పార్టీని, బదనాం చేస్తున్నారని, ఇలాంటి వారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బృందంఏసీపీ కి ఫిర్యాదు చేశారు. ఏసీబీ ఖచ్చితంగాఅసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి, ముత్యంరావు, ఏ మహేశ్వరి, ఎం రామాచారి, మల్లు స్వరాజ్యం, కాలనీ బాధితులు కాంతి, భాస్కర్, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు నిత్యవసరాలు వితరణ

**టీ.మీడియా,ఆగస్టు18,చింతూరు:** మండలంలోని రాజుపేట కాలనీ, ఎస్సీ కాలనీలలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ సందర్శించారు. ఎస్సీ దళిత వాడలో జమాల్ ఖాన్ కు స్వాగతం పలికిన అనంతరం సమస్యలపై ప్రజలు ఏకరూపెట్టారు. ప్రభుత్వాలు మారుతున్నా కానీ మా ఎస్సీ బీసీ బజారుల్లో కనీసం రహదారి సౌకర్యం కూడా లేదని డ్రైనేజీ లేకపోవడంతో నేరుగా వర్షం వరద నీరు నివాసాల్లో చేరుతుందని, కనీసం పక్క గృహాలు కూడా నీటికి ఏ ప్రభుత్వం కూడా కల్పించలేదని తమను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోయారు. దీనికి స్పందించిన జమాల్ ఖాన్ త్రాగునీటి సౌకర్యం కొరకు మంచినీటి బోరు వేపిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే పనులు ఏమైనా ఉంటే వాటిని ఈ బజారుకు తప్పకుండా కేటాయించేలా ప్రయత్నం చేస్తానని అప్పటికి జరగకపోతే నా వంతుగా చిన్న చిన్న రోడ్లు వంటివి తప్పకుండా వేయటం జరుగుతుందని హామీ ఇచ్చారు. వెనుకబడి పోవడానికి గల కారణాలు మనలోనే బలహీనతలు ఉన్నాయని మద్యపానం మానేయాలని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని క్రమశిక్షణ నిబద్ధత తో ఉంటే అన్ని సాధించుకోవచ్చని పెద్దలు పనిలో ఉంటూ పిల్లలు బడిలో ఉంటూ ఎవరి పని వారు చేసుకుంటే అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ముయ్యేటి ఏసమ్మ, ఇసంపల్లి సమ్మక్కకు జెకె సిటీ ట్రస్ట్ తరఫున పది కేజీల బియ్యం కిట్లను అందజేశారు. రాజుపేట కాలనీకి చెందిన ముంజపు సరస్వతి నిత్యాసరాలతో పాటు మరో వృద్ధురాలికి 2500, సుబ్రహ్మణ్యం అనే వ్యాధిగ్రస్తునకు 2500 లను అందజేశారు. అనంతరం హై స్కూల్ ను సందర్శించి నారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది సాదరంగా ఆహ్వానం పలికినారు అనంతరం పాఠశాలలో వంటషెడ్ లేని కారణంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే క్రమంలో ఇబ్బందులకు గురవుతున్నామని వంట షెడ్డు ఆవశ్యకతపై ఆయనను కోరగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి తన సొంత ట్రస్ట్ డబ్బులతో వంటశాలను నిర్మించి ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు పేరెంట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సిద్దు, గ్రామ పెద్దలు సరఫరాజ్ అలీ, పాఠశాల నూతన పేరెంట్స్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



## జామ మజీద్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన

**టీ మీడియా,ఆగస్టు18, గోదావరిఖని ప్రతినిధి:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ గోదావరిఖని జామా మజీద్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల కులమతాలను గౌరవించాలని సూచించారు. తక్షణమే హిందూ మత బంధువులపై దాడులను నిలిపివేయాలని, శాంతి నేలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒక మతాన్ని కించపరచడం, మరొక మతాన్ని దూషించమని ఏ మత గ్రంథం ప్రోత్సహించదని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా అన్ని మతాల ప్రజలకు శాంతి సందేశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రియాజ్, అబ్దుల్ సత్తార్, సర్వర్, అబ్దుల్, మైనారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుకులకు వేషణ వస్త్రాలు అందజేత

**టీ మీడియా, ఆగస్టు 18, ఎండపల్లి :** ఒగ్గు కళాకారులకు సంఘ సేవకుడు నాయకుడు సంఘ రమేష్ శనివారం రాజారాం పల్లి గ్రామంలోని ఒగ్గు కళాకారులకు వేషధారణ దుస్తులు అందజేశారు.ఒగ్గు కళాకారుల బృందం సభ్యులు తమకు అవసరమైన వస్తు సామాగ్రి కోసం రమేష్ ను కోరగా వెంటనే స్పందించి డోలు వేషధారణ దుస్తులు తగిన వస్తువులు అందజేశారని కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవ్వరికైనా నా ధ్వార అందించే సహాయ సహకారాలు అందిస్తానని సహాయం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తదానంతరం ఒగ్గు డోలు కళాకారులు నాయకుడు సంఘ రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలొ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**టీ మీడియా, ఆగస్టు18, గోదావరిఖని ప్రతినిధి:** గోదావరిఖని పరిధి మేడిపల్లి సెంటర్లో సర్దార్ పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయంతి వేడుకలు గౌడ సంఘం, బహుజన వర్గాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టిపిసి నుండి బి పవర్ రోజ్ వద్దకు ఊరేగింపుగా వెళ్లి గడ్డ వద్ద ఉన్న తెలంగాణ ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మేడిపల్లి సెంటర్లో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సర్వాయి పాపన్న చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, సురేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిక రాఖీ

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఞపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.



## నేడు మహాలక్ష్మి యాగం పూజలు

**టీ మీడియా, ఆగస్టు 18, మహానంది:** మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో వెలిసిన శ్రీ గంగా గౌరి సమేత మరకత లింగేశ్వర స్వామి, నవగ్రహ దేవాలయములు ఆలయంలో మహాలక్ష్మి యాగం పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మస్తాన్ రావు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. క్రోధి నామ సంవత్సరం, శ్రావణమాసం, శ్రావణ పౌర్ణమి, శ్రవణా నక్షత్రం రోజున 27 నక్షత్రాలకు 27హెూమగుండములతో సోమవారం ఉదయం 8 గంటలకు మహాలక్ష్మి యాగం పూజలు నిర్వహిస్తున్నామని,11 గంటలకు పూర్ణాహుతితో పూజలు ముగిస్తాయని తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, అనుగ్రహం పొందగలరని కోరారు.




## ఎస్సై అంకమ్మరావు బదిలీ

**టీ మీడియా ,ఆగస్టు 18 ,పెద్ద దోర్నాల:** దోర్నాల ఎస్సై . అంకమ్మరావు. బదిలీ అయ్యారు. ఆదివారం జిల్లాలో 21 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తర్వులు ఇచ్చారు. అందులో భాగంగా దోర్నాల ఎస్సై . అంకమ్మరావు. మార్కాపురం రూరల్కి బదిలీ అయ్యారు. ఈయన ఎన్నికల వేళ శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన వంతు పాత్రను పోషించారు. కాగా దోర్నాలకు ఇంకా ఎవరినీ నియమించలేదు.



## విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు.

**టీ మీడియా ,ఆగస్టు 18 ,కొణిజర్ల :** మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వైరల్ జ్వరాలతో మంచం పడుతూ ప్రాథమిక చికిత్స కేంద్రాలు చేరుకుంటున్న పరిస్థితి ఉండగా తనికెళ్ళ గ్రామానికి చెందిన పెద్దమల్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి గత వారం రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతు మెరుగైన వైద్య చికిత్స కోసం ఖమ్మం ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అప్పటికే తన ఆరోగ్యం విషమించిందని వైద్యులు తెలపడంతో వారి సూచనల మేరకు హైదరాబాద్ తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఒక్కసారిగా రాఖీ పండుగ వాతావరణం కాస్త విషాదంగా మారింది. అధికారులు స్పందించి గ్రామాల్లో అపరిస్కృతంగా ఉన్న పారిశుద్ధ్యాన్ని తొలగించి, దోమలు నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.



## నిందితులను వెంటనే శిక్షించాలి

**టీ మీడియా, ఆగస్టు 18, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతి వేదిక జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో కోల్కత్తాలో డాక్టర్ మమత హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కొవ్వొత్తుల తో నిరసన తెలుపడం జరిగింది. మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ మమతను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు మహిళకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు మమతను హత్య చేసిన నిందితులు ఉరి శిక్ష విధించాలని మాట్లాడడం జరిగింది. ఈ యొక్కకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మద్ధి లెట్టి, కార్యదర్శి సుశీల, రమ్లి, మహేశ్వరి, వనపర్తి అసెంబ్లీ ఇన్చార్జి జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ్, ఈ యొక్క కార్యక్రమానికి మద్దతుగా యస్. మల్లయ్య, యస్. రత్నమాల, పి. శ్రీనివాసులు, ముస్తక్, గంధం. చంద్రయ్య, సి.కుశ, కురుమూర్తి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన శాసనసభ్యులు

**టీ మీడియా, ఆగస్టు 18,గోదావరిఖని ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి పూల బొకే అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ఎంతగానో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రామగుండం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారనిఎమ్మెల్యే తెలిపారు.



## కదులుతున్న...



# అవినీతి డొంక

## ఖమ్మం కేంద్రంగా వైద్య ఆరోగ్యశాఖలో రూ.కోట్లు దందా

- ఫాంహౌస్‌లు, విల్లాలు
- ఫేక్ సర్టిఫికెట్ ఉద్యోగాలు
- మాలతి హయాం లో అనుమతి లేని 500 ల ఆస్పత్రులు
- సూర్యాపేట, కొత్తగూడెం లోనూ ఇవే అక్రమాలు

**టీ మీడియా,ఆగస్ట్ 18, హైద్రాబాద్ బ్యూరో :**
వైద్య ఆరోగ్య శాఖ లో అవినీతి డొంక కదులుతోంది. గత ప్రభుత్వ కాలంలో నే అంకురార్పణ జరిగిన బాగోతం పై ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కొత్తగూడెం జిల్లాకు చెందిన గడల శ్రీనివాస రావు హెల్త్ డైరక్టర్ గా ఉన్న కాలం లో ఆ జిల్లా తో పాటు, సూర్యాపేట, ఖమ్మం వైద్య ఆరోగ్య శాఖ ల్లో భారీ అక్రమాలు జరిగాయి. అన్నింటికి కేంద్రంగా ఖమ్మం ఉన్నట్లు ప్రాథమిక విచారణ లొ తేలినట్లు సమాచారం. అనంతరం గడల శ్రీనివాస రావు రాజీనామ ఆమోదించిన ప్రభుత్వం,ఖమ్మం జిల్లా కలెక్టర్ సూచన మేరకు డి ఎం హెచ్ ఓ మాలతీ ని ప్రభుత్వం కు సరేండర్ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కు చెందిన అంబులెన్స్ (ఇన్నోవా )మాజీ డి ఎం హెచ్ ఓ కొండల రావు కాలం లో మాయం అయింది. కొండల రావుది మధిర స్వస్థలం. సరేండర్ అయిన మాలతి కాలం లో జిల్లాలో అనుమతి లేని ఆస్పత్రుల సంఖ్య 500 లకు చేరింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనుమతి ఇచ్చినవి జిల్లా వ్యాప్తంగా 273మాత్రమే.. వీటిలో కొన్ని మూత పడినా ఇంకా లిస్టు నుండి తొలగించలేదు..నకిలి బిల్లులు రియంబర్స్ మేంట్ కోసం జారీ అవుతున్నాయి. మాలతి అమ్మ పేరున వాహనం రిజిస్టర్ చేయించడం,కిరాయి కి తీసుకొని వాటిని తీసుకున్నట్లు నకిలీ బిల్లు లు, కరోనా నిధులు,మందులు స్వాహా, మమతా ఆస్పత్రి పట్ల ఉదాసినత, నకిలి సర్టిఫికెట్ ల తో నియమకాలు ఆఫీస్ లొ అర్హత లేని బంధువు కు కిలక పోస్ట్ ఇచ్చి కోట్లు స్వాహ చేశారని ఆరోపణ లు ఉన్నాయి. ఇన్ని జరుగుతున్న చర్యలు లేకుండా ఉండటానికి ఉన్నత స్థాయిలో సహకారం అనేది తెలుస్తోంది. ఇదే స్థాయి లో ఉన్న పలు జిల్లాల పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టింది. పలువురు కు ఫాం హౌస్ లు, ఖరీదు అయిన విల్లాలు కూడా ఉన్నట్లుగా ప్రాథమిక విచారణలో బైట పడినట్లు తెలుస్తోంది. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాలతి వ్యవహారం రాష్ట్ర వ్యాప్త చర్చ








GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (VIGILANCE & ENFORCEMENT) DEPARTMENT

FROM
A BALAKOTI,
ADDL.SUPERINTENDENT OF POLICE,
REGIONAL VIGILANCE &
ENFORCEMENT OFFICER,
WARANGAL.

TO
THE DISTRICT MEDICAL &
HEALTH OFFICER,
KHAMMAM DISTRICT.

Rc.No. 03/RVEO/WGL/DEV/DSP/2024, Dt: 18-04-2024.

Sir,

Sub: Vigilance & Enforcement Department – Warangal Unit – Certain information called for – Request – Reg.

Ref: 1) Memo No.345/V&E/D3/2024, dt.02.04.2024 of D.G., V&E, TS, Hyd. 2) G.O.Ms.No.504, GAD (V&E) Department Dated:25/11/1997.

It is to inform that, as per instructions of the Director General, V&E, TS, Hyderabad is directed to conduct enquiry into the submit matter, the Vigilance & Enforcement Officials of Warangal unit is taken up enquiry on Smt. Malathi, Medical & Health Officer of Khammam District.

1) How many Hospitals have been given Temporary & Permanent Permissions since 2019 to till date.
2) How much did you spend on Hotels from 2019 to 2023 for higher officials, Hyderabad.
3) How much NHM funds have been received and how much spent on from 2019 to 2023.
4) Details of how many private vehicles are there and how many private vehicles have been paid from 2019 to 2023.
5) How much Covid funds have been received and how much spend on from 2019 to 2022 and details of distributed Remdesivir injections and Rapid test kits to Mamamatha Hospital, Khammam.
6) Details of Compassionate appointments employees, qualifications and designations from 2019 to till date.
7) How much National Quality Assurance Standards (NQAS) funds have been received and how much spent on from 2019 to 2023

In this connection it is requested to submit the connected records within (7) days from the date of receipt of this letter.

The Government vide G.O.Ms.No.504, GA (V&E) Dept., Dt:25.11.1997 have made it mandatory to all the Govt. Depts / Govt. under takings to extend co-operation to Vigilance & Enforcement Department by making over records for enquiry / verification / investigation etc.,

This may be treated as the Most Urgent.

Yours faithfully,
Regional Vigilance & Enforcement Officer,
WARANGAL.

Address:
O/o. Regional Vigilance & Enforcement Officer,
H.No 2-6-1071, KLN Reddy Colony,
Hanamkonda, Warangal
Cell No: 9154389140
Email: rveo_wgl@rediff.com

జరుగుతుంది. కొంతమంది వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత స్థాయి అధికారులు సెలవు ప్రయత్నం లో ఉన్నారు. ఖమ్మం కార్యాలయం లోని ఒక అధికారి సెలవు ఆలోచన లో ఉన్నట్లు తెలిసింది. ఆయన శనివారం సాయింత్రం నుండి అందుబాటు లో కూడా లేరు.

### 2017 లోనే నకిలీ బిల్లులు..

ఖమ్మం మాజీ డి ఎం హెచ్ ఓ మాలతి అదనపు అధికారిగా ఉన్నప్పుడు స్వాతి,స్పందన మరి కొన్ని అస్పత్రు లు పేరున భీమా కోసం నకిలి బిల్లులు జారీ అయ్యాయి. డాక్టర్ల సంత కాలు ఫోర్జరీ చేసారు అని స్పందన ఆసుపత్రి అధినేత డాక్టర్ గోపినాద్ వివరణ ఇచ్చారు. స్వాతి ఆస్పత్రి అధినేత(డాక్టర్ కారు)మాత్రం అవి నకిలి వి కావు మా పార్టనర్ ల మధ్య గొడవల తో ఆరోపణలు అన్నారు.ఆదే స్వాతి అస్పత్రి కి చెందినవి నాయక ఆస్పత్రి పై 2023 లో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం నకి లి బిల్లు లు ఇచ్చారని కేసు అయింది. అప్పుడు మాలతి డి ఎం హెచ్ ఓ గా పూర్తి బాధ్యత ల్లో ఉన్నారు.ఈ స్కామ్ లొ డాక్టర్ మాలతీ పాత్ర ఉన్నట్లుగా వార్త లు వచ్చాయి. ఇటువంటి అనేక ఫేక్ లు ఖమ్మం తో పాటు పలు జిల్లా ల్లో నడిచాయి.డాక్టర్ వృత్తి తో సంబంధం లేని వ్యక్తి ఖమ్మం నగరం లొ అయిదు చోట్ల ఆస్పత్రు లు నడువు తున్నారు.అందులో మూడు మాత్రమే అనుమతులు ఉన్నాయి మరో 15 ఆస్పత్రులు కేవలం కాగితాల కు పరిమితం అయ్యి.. బిల్లులు మాత్రం ఇవ్వడం వెనుక డి ఎం హెచ్ ఓ మాలతి బినామీ వ్యవహారం అని తెలుస్తోంది.

### మాలతి పై ఆరోపణలు

1) జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ తన కోటరీ ద్వారా ప్రైవేట్ హాస్పిటల్స్ నుండి వసూళ్లకి పాల్పడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజల వద్ద నుండి చేసే దోపిడీనీ అదుపు చేయకుండా తన వాటా తను తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారు. ప్రైవేట్ హాస్పిటల్ టెంపరరీ %ఽ% పర్మినెంట్ పర్మిషన్ కోసం ఇన్ వార్డ్ లో దరఖాస్తు ఇస్తారు. కానీ పర్మిషన్ ఇచ్చే లెటర్ మాత్రం ఔట్ వార్డ్ రిజిస్టర్ మెయింటైన్ చేయకుండా ముడుపులు ఇస్తేనే ఇస్తున్నారు.2) అలాగే హైదరాబాద్ నుండి వచ్చే అధికారులకు 2019 నుండి 2023 వరకు ఇప్పటి వరకూ హెరీటల్ రూమ్స్ కి, భోజనాలకు కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరిపితే ఎంత అవినీతికి పాల్పడింది వెలుగు లోకి వస్తుంది.3)2019 నుండి 2023 వరకు ఫండ్స్ ఎన్ని వచ్చాయి, దేనికి ఎంత ఖర్చు పెట్టారు. ఈ నిధుల దుర్వినియోగంపై విచారణ చేయవలసిందిగా కోరుచున్నాము.4)అద్దె వాహనాలు ఎన్ని పెట్టారు, ఆ ప్రోగ్రాం ఆఫీసర్స్ టూర్ ప్రోగ్రాం వివరాలు, జిల్లా మలేరియా అధికారిగా పనిచేసిన శ్రీమతి సంధ్య వాహనం పెట్టకుండానే గత రెండు సంవత్సరాలుగా డబ్బులు డ్రా చేసినారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి గారు తన సొంత వాహనాన్ని బినామీ పేరుతో ఆర్బీఎస్కే స్కీంలో గత నాలుగు సంవత్సరాలుగా నడిపిస్తూ వాహనం తిరగకుండానే బిల్లులు డ్రా చేస్తున్నారు. దీనిపై విచారణ చేయవలసిందిగా కోరుచున్నాము.5) కోవిడ్ టైంలో వచ్చిన బడ్జెట్ 2019 నుండి2022 వరకు పర్చేజ్ ఏ ఏ ఐటమ్స్ కొన్నారు, దేనికి ఎంత ఖర్చు పెట్టారు అనే దానిపై మరియు గత ప్రభుత్వ మాజీ మంత్రికి చెందిన మమత హాస్పిటల్కు కోవిడ్ టైంలో7) ఉపకేంద్రాలకు వచ్చిన బడ్జెట్ వారికి ఇవ్వకుండా వీరే పర్చేజ్ చేసారు. దానితో పాటు అవార్డు కింద వచ్చిన ఇన్సెంటివ్ పారితోషకాన్ని కూడా వారికి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. దీనిపై విచారణ చేయవలసిందిగా కోరుచున్నాము.8) రాష్ట్ర నాయకుడిని గత 2 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు పోస్టింగ్ ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేశారు. వైద్య మరియు ఆరోగ్య శాఖ నాయకులు మరియు సభ్యులను గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల ప్రోద్బలంతో అనేక వేధింపులకు గురి చేశారు.

# టెక్స్ టైల్ పార్క్ ప్రజలకు చాలా అవసరం

**టీ మీడియా,ఆగస్టు18,హన్మకొండ:**ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు పర్యటించారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానగా ముఖ్యమైన అంశాలు విశ్లేషించుకున్నా మని, పరకాలకు సంబంధిం చిన విషయంపై హైదరాబా దులో మాట్లాడనున్నా మన్నారు. టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఉపయోగ పడుతుందని, టెక్స్ టైల్ పార్క్ విషయం లో గత ప్రభుత్వాలు మాట లకే పరిమితం చేసిందన్నా రు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..గతంలో వరంగల్ కు వచ్చిన ముఖ్యమంత్రి టెక్స్ టైల్ పార్క్ ను ఈ దేశం లో కాదు, ప్రపంచ దేశంలకే రోల్ మోడల్ గా చేయాలని ఉందని,




ముఖ్యమంత్రి కొరియా వెళ్లినపుడు%ొ% టెక్స్ టైల్ పార్క్ గురించి అనేక విషయాలు మాట్లాడార న్నారు. రానున్న రోజుల్లో టెక్ టైల్ పార్క్ కి పెద్ద కంపెనీలు రావడానికి సుముఖం గా ఉన్నారని, ప్రజలు పక్షపతికి గా ఉండేది ఈ ప్రభుత్వమ న్నారు మంత్రి పొంగులేటి. వైఎస్ జల యజ్ఞం లో భాగంగా, కొనేమాకుల రాబోయే కొద్ది రోజుల్లో తప్పకుండా ఓపెన్ చేస్తాం, ఆ ప్రాంత ప్రజలు ఉపయోగ పడుతుందని, నెల రోజుల్లో లోప్ నూతన హాస్పిటల్ మొదటి ఫ్లోర్ ప్రారంభించి, పాత హాస్పిటల్ షిఫ్ట్ చేస్తామన్నారు.అంతేకాకుండా..' మున్సిప ల్ పరిదిలో డ్రెయిన్, లోపం తో ప్రజలు ఇబ్బంది పడుతు న్నారు.. గత ప్రభుత్వం 4 కోట్ల తో మొక్కుబడి గా పనీ చేసింది%ొ% పరకాల లో డ్రెయిన్ సమస్యలు లేకుండా చేస్తాం%ొ% ప్రతి ఇంటి కి కొబ్బరి నీళ్లు ఇస్తామని చెప్పిన గత ప్రభుత్వం మిషన్ భగీరథ బాగోతం బయటపడింది అన్నారు.ప్రజలకు స్వచ్చమైన మంచి నీరు ఇవ్వాలని ఈ ప్రభు త్వం నిర్ణయం.. మాటల తో కాకుండా,ధనిక రాష్ట్రం అని కాకుండా, అభివృద్ధి, సంక్షే మాన్ని దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్నాం%ొ% ప్రజలు కిచ్చిన రూపాయి నుంచి 2 లక్షలు వరకు రుణ మాఫీ చేసినం.. ఇప్పటి వరకు 19 వేల కోట్లు రైతుల ఖాతా లో జమ అయ్యింది%ొ% ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న నాయకులు కొంత మంది నీ రెచ్చగొడు తున్నరు.. రానున్న రోజుల్లో అర్హులైన రైతులకు 12 వేల కోట్ల అందిస్తాం%ొ% ఇది ఇందిరమ్మ రాజ్యం%ొ% ఎన్నికల ముందు జాబ్ క్యాలెండరు మాట ఇచ్చి నెరవేర్చుకున్నం,అసెంబ్లీ లో విడుదల చేసినం%ొ% మాటల తో కాకుండా మౌలిక వసతుల విషయం లో ఈ ప్రభుత్వం సదుపాయాలు అందిస్తుంది.' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు...



## వివాహ వేడుకలకు హాజరైన వైరా ఎమ్మెల్యే

**టీ మీడియా,ఆగస్టు18,కారేపల్లి:** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ ఆదివారం కారేపల్లి లో జరిగిన విహా వేడుకలకు హాజరయ్యారు. కారేపల్లి చెందిన జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాసరావు మేనకోడలు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించారు. గాయపడకు చెందిన జంపాల వెంకటేశ్వర్లు కుమారుడు వివాహము గూడెంలో జరిగింది దానికి హాజరైన ఎమ్మెల్యే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం విశ్వనాధపల్లి లో ఇటీవల మృతి చెందిన తోటకూరి నాగేశ్వరరావు సోషల్ నా కార్యక్రమానికి హాజరై నా ఇష్టం చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు ఆయన కుమారులు తోటకూరి రాంబాబు, ఆచ్చారావు లను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీర ప్రతాప్, మల్లెల నాగేశ్వరావు, గుగులోత్ శ్రీను, ధారావత్ వినోద్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హిరాలాల్ గుగులోత్ భీముడు, పెద్దబోయిన ఉమాశంకర్, షఫీ, మజీద్ పాషా, తదితరులు పాల్గొన్నారు



## మహానందిలో పెళ్ళిళ్ల సందడి

**టీ మీడియా, ఆగస్టు 18, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో శ్రావణమాసం తొలి ముహూర్తం సందర్భంగా నూతన వధూవరులు ఆదివారం కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల సన్నిధిలో పురోహితులు వేదమంత్రోశ్చరణల మధ్య ఓ ఇంటివారయ్యారు. క్షేత్రంతోపాటు పలు మండపాలు, కళ్యాణ వేదికలు, సత్రాలల్లో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు ప్రకాశం, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వారు మహానందిలో తమ పిల్లలకు ఎవరి శక్తికి తగినట్లు వారు హిందూ సంప్రదాయాలను అనుసరిస్తూ వివాహాలను జరిపించారు. మహానందిలో వివాహాలకు ఎంతో అనువైన వసతులు న్దందున ఇక్కడే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రికి చేరుకున్న వధూవరులు ఆదివారం సుమారు 20 జంటలకుపైగా ఓ ఇంటివారయ్యారు.

## సింగరేణి జిఎంతో ఉసిరికాయలపల్లి గ్రామస్తులు

**-రహదారి నిర్మాణానికి సింగరేణి జిఎంకు వినతి**

**టీ మీడియా,ఆగస్టు18,కారేపల్లి:** ఉసిరికాయ పల్లి నుండి శాంతినగర్ ఓపెన్ కాస్ట్ వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు బోడ సెట్రాం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆదివారం సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఇల్లందులోని సింగరేణి జీఎం ఆఫీసులో ఆయనను కలిసిన నాయకులు ఉసిరికాయలపల్లి నుండి శాంతినగర్ ఓపెన్ కాస్ట్ వరకు రోడ్డు,కల్వర్ట్ నిర్మాణం చేయటం వలన ఉసిరికాయలపల్లి చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని జీఎంకు వివరించారు. దీనిపై జీఎం సానుకులంగా స్పందించారని బోడ సెట్రాం తెలిపారు. జీఎం ను కలిసిన వారిలో బోడ మంగీలాల్, పచ్చిపాల సైదులు యాదవ్, కే. అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**టీ మీడియా ,ఆగస్టు 18,:**ధర్మారం మండల కేంద్రంలో డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మారం మండల కేంద్రంలో ప్రారంభించిన దంత సమస్యల చికిత్స కేంద్రం చుట్టు వున్నా గ్రామాల ప్రజలకు సౌకర్యం గా ఉంటుందని పట్టణాలకు వెళ్లే బాధ తగ్గుతుందని తమ యొక్క విలువైన సమయం హృదకాకుండా ఉంటుందని ఈ సందర్భంగా వైద్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఆరు గ్యారెంటీలు ఆంక్షలు లేకుండా అమలు చేయాలి

**టీ మీడియా,ఆగస్టు18,కారేపల్లి:**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఆంక్షలు లేకుండా అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 22న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కారేపల్లి మండలం మోకాళ్లగుంపు లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం హామీల అమలుకు తక్షణమే కార్యచరణకు పూనుకోవాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ,కొత్త పెన్షన్లు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు తో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. పేదలు తమ సమస్యల పరిష్కారంకు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ల చేస్తు 22 ఆగస్టు 2024న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు తాటిల పాపారావు, రావుల నాగేశ్వరావు, పులకాని సత్తిరెడ్డి, హరిదాస్ .జి రాము, భూక్య నాగరాజు,రాంప్రసాద్.(బోస్), రాంబాబు. సుధాకర్, సురేష్, వెంకటేశ్వర్లు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత చైర్మన్ ఐలయ్య జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసిన వైరా ఎమ్మెల్యే**

**టీ మీడియా,ఆగస్టు18,కారేపల్లి:**కారేపల్లి సంత ఆలయ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య జన్మదిన వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్వయంగా కేక్ కట్ చేసి ఐలయ్య కు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐలయ్య సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉంటూ అనేక ప్రజా సేవా కు అంకిత మైన వ్యక్తి అని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై రాజారాం, నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**టీ మీడియా,ఆగస్టు18,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.



## బహుజన యుద్ధ వీరుడు సర్దార్ 374 జయంతి

**టీ మీడియా,ఆగస్టు18,ఖమ్మం :**బహుజన యుద్ధ వీరుడు సర్దార్ 374 జయంతి సందర్భంగా ఖమ్మంలో ట్యాంక్బండ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అర్పించిన బీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి మాట్లాడుతూ... గోల్కొండ నవాబుపై యుద్ధం ప్రకటించి రాజాధికారాన్ని చేజిక్కించుకొని ఆరు నెలల పాటు గోల్కొండ సామ్రాజ్యాలే ఏలిన దళిత బహుజన బిడ్డ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయనను అందరూ భావితరాల వాళ్ళు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్ గారు మరియు ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

